డాక్టర్స్ మెడికల్ అకాడమీ నుంచే అత్యధిక మెడిసిన్ సీట్లు

డీఎంఏ విజయోత్సవ వేడుకల్లో యుగంధర్

డాక్టర్స్ అకాడమీ వేడుకల్లో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న తుమ్మల యుగంధర్

ఖమ్మం ఎడ్యుకేషన్, జూలై 28: మెడికల్ విద్యను అందుకునే వారిలో ఎక్కువ మంది డాక్టర్స్ మెడికల్ అకాడమీ నుంచే ఉండడం ప్రశంసనీయమని కాంగ్రెస్ నాయకుడు తుమ్మల యుగంధర్ అన్నారు. ఆదివారం నగరంలోని భక్త రామదాస్ కళాక్షేత్రంలో డాక్టర్స్ మెడికల్ జూనియర్ కళాశాల విజయోత్సవ వేడుకలు, స్వాగత, వీడ్కోల్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత యుగంధర్ జ్యోతీ ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రసంగించారు. ఒకే సంవత్సరంలో 150కి పైగా ప్రభుత్వ మెడికల్ సీట్లు సాధించడం గర్వకారణమన్నారు. అనంతరం విద్యార్థులకు స్టెతస్కోప్, మెమొంటోలు అందజేశారు. కార్యక్రమంలో ఎస్‌బీఐటీ చైర్మన్ గుండాల కృష్ణ, ఏసీపీ శ్రీనివాసరావు, డాక్టర్ రాజేశ్వరరావు, వీరారెడ్డి, చల్లా శేషగిరి, డైరెక్టర్స్ రాయల సతీష్‌బాబు, ఈగా భరణికుమార్ పాల్గొన్నారు.

గ్రానైట్ పరిశ్రమ సమస్యల పరిష్కారానికి కృషి

రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు

రాయలను సత్కరిస్తున్న యూనియన్ నాయకులు

మామిళ్లగూడెం, జూలై 28: గ్రానైట్ పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో ఖమ్మం గ్రానైట్ ఫ్యాక్టరీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాయల నాగేశ్వరరావును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రానైట్ పరిశ్రమ నుంచి ఎదిగిన నేను వారి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. వెంకటరమణ, శ్రీనివాస్, నాగేశ్వరరావు, రమేష్‌రెడ్డి, రవికుమార్, యుగేందర్, శ్రీధర్ పాల్గొన్నారు.

వానొస్తే కరెంట్ కట్..

పెనుబల్లి, జూలై 28: మండల వ్యాప్తంగా ఆదివారం సాయంత్రం వర్షం కురియడంతో విద్యుత్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పెనుబల్లి పెద్దాసుపత్రిలో రోగులు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులకు గురై చీకట్లోనే గడపారు. సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 7.30 గంటల వరకు పాటు విద్యుత్ లేకపోవడంతో వైద్యశాల అంతా చీకటిమయంగా మారింది. అత్యవసర సేవలు అందించే వైద్యశాలకు జనరేటర్ అందుబాటులో ఉంచాలని రోగులు కోరుతున్నారు.

విద్యార్థులకు లూసిదా చేతిరాతపై శిక్షణ

మధిర, జూలై 28: మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లి జడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు లూసిదా చేతిరాతపై ఆదివారం శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంఈవో వై.ప్రభాకర్‌రావు విద్యార్థులు శ్రద్ధతో క్రమశిక్షణతో చేతిరాత నేర్చుకుంటే పరీక్షలలో ఉత్తమమైన ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. రైటింగ్ ట్రైనర్స్ బీ రవికుమార్, పీ ప్రశాంత్, హేమంత్ విద్యార్థులకు ఇంగ్లిష్, తెలుగు, హిందీ రాతలో మెలుకువలు నేర్పించారు.

పంచాయతా కార్యదర్శులపై ఎంపీపీ ఆగ్రహం

చింతకాని, జూలై 28: పంచాయతీ కార్యదర్శులపై ఎంపీపీ కోపూరి పూర్ణయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం జరిగిన సర్వసభ్య సమావేశంలో గ్రామాల్లో పారిశుధ్య పనుల్లో సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సభ దృష్టికి పలువురు ఎంపీటీసీలు తీసుకువచ్చారు. పలు గ్రామాల కార్యదర్శుల సమాధానం కోసం పిలవగా వారు రాకపోవడంతో ఎంపీపీ ఆగ్రహంతో పంచాయతీ కార్యదర్శుల గైర్హాజర్ విషయాన్ని మినిట్స్ పుస్తకంలో నమోదు చేయాలని, తక్షణమే వారికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఎంపీడీవో రేబెల్లి రామయ్యను ఆదేశించారు. అనంతరం ఎంపీటీసీలను సన్మానించారు.

నాగళ్ల మృతి నివాళి

కూసుమంచి, జూలై 28: కాంగ్రెస్ నాయకుడు నాగళ్ల నర్సిహారావు శనివారం రాత్రి మృతిచెందాడు. విషయం తెలుసుకున్న మంత్రి పొంగులేటి, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, పువ్వాళ దుర్గా ప్రసాద్ జుఝుల్‌రావుపేట వెళ్లి నర్సింహారావు మృతదేహాన్ని సందర్శించి నివాళి అర్పించి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. మంత్రి తుమ్మల, ఎంపీలు రఘురాం రెడ్డి, రేణుకాచౌదరి ఫోన్ ద్వారా కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు.

సూర్యప్రకాష్‌రావుకి మంత్రి పొంగులేటి నివాళి

చింతకాని, జూలై 28: మండలంలోని జగన్నాధపురం గ్రామానికి చెందిన కోలేటి సూర్యప్రకాష్‌రావు (60) ఇటీవల చికిత్స పోందుతూ మృతిచెందారు. విషయం తెలుసుకున్న మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ సూర్యప్రకాష్‌రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించి కుటుంబ సభ్యులకు తమప్రగాఢ సానుభూతిని తెలిపారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **సత్తుపల్లి బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **తాళ్ళూరి సుజాత**, W/o: **నాగేశ్వరరావు, వయస్సు**: 40 సం॥లు, **వృత్తి**:గృహిణి, **నివాసం** : ఇ.నెం. 32-42-6/3, గులాముద్దీన్ నగర్, నియర్ చైతన్య కాలేజీ, మాచవరం,విజయవాడ,ఎన్‌టిఆర్ జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు.కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు.తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి: ఖమ్మం జిల్లా రిజిస్ట్రారు, జిల్లా పరిషత్ ఖమ్మం,కల్లూరు సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసు పరిధిలో తల్లాడ మండలం, నూతనకల్ గ్రామపంచాయితీ, నూతనకల్ గ్రామరెవిన్యూ రికార్డు దాఖలా సర్వే నెం. 260బి మింజూమలే, **డాక్యుమెంట్ నెం.662/2024**, విస్తీర్ణము : 242-00 చ॥గ॥లకు సమానమగు202.34చ॥మీ॥ల ఖాళీనివేశన స్థలమునకు హద్దులు : **తూర్పు:** మావే ఏర్పాటు చేయబడిన దారి, **పడమర** :తెనాలి కేశవులు గారి ఇల్లు,**ఉత్తరం**:నా స్వంత స్థలము, **దక్షిణం**:రేగళ్ళ రమేష్ గారి స్థలము.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

లీగల్ నోటీసు

గాజుల అమర్‌నాథ్, ఖమ్మం
To
తుపాకుల వెంకన్న తండ్రి భద్రయ్య, వయస్సు 46 సంవత్సరాలు, వృత్తి: రియల్ ఎస్టేట్, R/o నేలకొండపల్లి రోడ్, కూసుమంచి, ఖమ్మం, పిన్-507159, ఫోన్: 9666351599.
మా క్లయింట్ కోలపూడి యశోద భర్త కె. నర్సయ్య, వయస్సు 60 సంవత్సరాలు, వృత్తి: గృహిణి, ఇంటి నం. 2-163/F, కూసుమంచి (మం), సూర్యనగర్, ఖమ్మం జిల్లా-507159. మీ యొక్క కుటుంబ అవసరాల నిమిత్తం.
మా క్లయింట్ కోలపూడి యశోద గారి నుండి 30,00,000/- (ముప్పై లక్షల రూపాయలు) తీసుకుని 14.06.2023న ప్రామిసరీ నోటు వ్రాసి ఇచ్చినారు. మా క్లయింట్ తిరిగి 17.05.2024న అడగగా మీరు చెక్కు వ్రాసి ఇచ్చినారు అది 20.05.2024, 03.07.2024న రెండుసార్లు బౌన్స్ అయినది. మీ యొక్క అడ్రస్‌కు లీగల్ నోటీసు పంపడం జరిగినది. 22.07.2024న ఆ అడ్రస్‌లో లేరు కావున ఈ పత్రిక ప్రకటనను లీగల్ నోటీసుగా భావించి 15 రోజులలోపు సమాధానం ఇవ్వగలరు అదే విధంగా చెక్కు అమౌంట్ మొత్తం చెల్లించగలరు లేని యెడల మీ పై U/sec 138 & 142 ప్రకారం చెక్కు బౌన్స్ కేసు వేయడం జరుగుతుంది.
సం/- **గాజుల అమర్‌నాథ్**, న్యాయవాది
ఖమ్మం, ఫోన్: 8885491372
తేది: 29.07.2024, ఖమ్మం.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

జర్నలిస్టుల ఇళ్ల స్థలాల ప్రక్రియను వేగవంతం చేయండి

కలెక్టర్‌కు మంత్రి తుమ్మల ఆదేశాలు

పలు అభివృద్ధి కార్యక్రమాలపై కలెక్టర్, కేఎంసీ కమిషనర్‌తో సమీక్ష

కలెక్టర్, కమిషనర్‌లతో మాట్లాడుతున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మం, జూలై 28: జర్నలిస్ట్ ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించి సత్వరమే ఇళ్ల పట్టాలు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కలెక్టర్ ముజామిల్ ఖాన్‌ను ఆదేశించారు. అర్హులైన జర్నలిస్ట్‌లకు ఇళ్ల స్థలాలు కేటాయించేలా ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. ఖమ్మం నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలపై మంత్రి తుమ్మల కలెక్టర్, నగర కమిషనర్ అభిషేక్ అగస్త్యతో ఆదివారం క్యాంప్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ముస్లిం మత పెద్దలతో చర్చించి ఖమ్మం నగరంలో అవసరమున్న చోట ఖబరస్థాన్, షాదీఖాన ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. శిథిలావస్థలో ఉన్న సోషల్ వెల్ఫేర్, మైనార్టీ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్ తో పాటు ఇతర ప్రభుత్వ స్కూల్స్ ఏవైనా ఉంటే తక్షణమే ఖాళీ చేసి వాటిని కూలగొట్టి నూతన భవనాల నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ఖమ్మం కార్పొరేషన్ లో శానిటేషన్ విషయంలో అపరిశుభ్రత ఉందని, అసౌకర్యంగా ఉందని ప్రజల నుంచి ఫిర్యాదులు ఉన్నాయని, సత్వరమే చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. ఖమ్మం నగరంలో డ్రైనేజ్ వ్యవస్థ పటిష్టంగా ఉండేలా మెరుగు పరచాలని, సారథి నగర్ రైల్వే అండర్ బ్రిడ్జి సత్వరమే ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు. గోళ్ళపాడు ఛానల్ ఆధునీకరణ పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్ ప్రజలకు ఆహ్లాదం పంచేలా మౌలిక వసతుల కల్పన చేయాలని, మెయిన్ రోడ్ నుంచి పార్క్ వరకు రహదారి నిర్మాణం చేపట్టాలని మంత్రి ఆదేశాలు ఇచ్చారు. ఆహ్లాదం కోసం ఏయే శాఖలు నిర్మాణం చేపట్టాలో శాఖల వారీగా నివేదిక తయారు చేయాలని, వెలుగుమట్ల అర్బన్ పార్క్‌ను మణిహారంలా తీర్చిదిద్దాలని ఆదేశించారు.

భక్తిశ్రద్ధలతో బోనాల జాతర

సత్తుపల్లి టౌన్ : బోనాలతో విద్యార్థినులు

బోనకల్లు: బోనాలు తీసుకొస్తున్న మహిళలు

ఖమ్మం వ్యవసాయం : బోనాల ఉత్సవాల్లో కూరాకుల, పగడాల

కారేపల్లి: బోనాలతో మహిళలు

ఖమ్మం వ్యవసాయం, జూలై 28: ఏటా యాదవులు జరుపుకునే గంగమ్మ బోనాల ఉత్సవాలు ఆదివారం ప్రారంభయ్యాయి. యాదవ సంఘం నాయకులు తొట్టి వెంకన్న, కన్నయ్య, ఇతర సభ్యులతో నిర్వహించే ఉత్సవాల ప్రారంభానికి డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, యాదవ సంఘం నాయకుడు, బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు హాజరయ్యారు. తొలుత గంగమ్మ గంప వద్ద వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీర్ల వర ప్రసాద్, గంగరాజు, లింగయ్య, శరబంది బారి, మల్సూర్, అప్పారావు, రమేష్ పాల్గొన్నారు.

బోనకల్లు, జూలై 28: మండల కేంద్రంలోని శ్రీమహాకాళి మహాలక్ష్మి, మహాసరస్వతి, శ్రీనవదుర్గాదేవి అమ్మవారికి ఆషాఢ మాసం సందర్భంగా భక్తిశ్రద్ధలతో మహిళా భక్తులు ఆదివారం బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా మహిళలు పూజలు నిర్వహించి అమ్మవారికి పసుపు, కుంకుమతో పట్టువస్త్రాలను సమర్పించారు. తీర్థప్రసాదాలు అందజేశారు.

సత్తుపల్లిటౌన్, జూలై 28: పట్టణంలోని త్రివేణి పాఠశాలలో ఆదివారం బోనాల సంబురాలు నిర్వహించారు. విద్యార్థులు పోతురాజు, అమ్మవారి అలంకరణలతో సాంప్రదాయ రీతిలో అమ్మవారికి బోనం సమర్పించారు. ప్రిన్సిపాల్ సరిత, వైస్‌ప్రిన్సిపాల్ పద్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాయల చంద్రశేఖర్ పోరాట జీవితం ఆదర్శం

మాట్లాడుతున్న మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు

ఖమ్మం/ రఘునాథపాలెం, జూలై 28: అట్టడుగు వర్గాల ప్రజల కోసం జీవితాన్ని త్యాగం చేసిన కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ జీవితం ఆదర్శమని సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు అన్నారు. ఖమ్మంలోని ఎస్ఆర్ గార్డెన్‌లో ఆదివారం జరిగిన రాయల చంద్రశేఖర్ సంస్కరణ సభలో ఆయన మాట్లాడారు. చంద్రశేఖర్ అకాల మరణం సమాజానికి తీరని లోటని అన్నారు. తన జీవితాన్ని చివరివరకు ప్రజలకు అంకితం చేశారని కొనియాడారు. మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హాజరై చంద్రశేఖర్ చిత్రపటంపై పూలు చల్లి నివాళి అర్పించారు. అనంతరం వారు ప్రసంగిస్తూ.. ప్రజల తరపున పోరాడిన చంద్రశేఖర్ ధన్యుడని అన్నారు. అనంతరం మాస్‌లైన్ నేతలు, దాని అనుబంధ సంఘాల బాధ్యులు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

ప్రైవేట్ విద్యావ్యవస్థ చాలా బలంగా ఉంది

ప్రైవేట్ స్కూల్ టీచర్‌కు అవార్డు అందజేస్తున్న మంత్రి

ఖమ్మం ఎడ్యుకేషన్, జూలై 28: జిల్లా ప్రైవేట్ విద్యా వ్యవస్థ బలంగా ఉండడానికి కారణం శేషుకుమార్ అని మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం నగరంలోని ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్‌లో సూరపనేని శేషుకుమార్ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లాలోని 182 ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేస్తున్న వారిలో 257 మందికి బెస్ట్ టీచర్ అవార్డులను మంత్రులు అందజేశారు. ఫెమా అధ్యక్షుడు మువ్వా శ్రీనివాసరావు, ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు మధుసూదన్, రమేష్‌రావు, శేఖర్‌రావు, కాంతారావు, వెంకటేశ్వరరావు, వీరారెడ్డి, శేషగిరి, నవీన్, శశిధర్‌రెడ్డి, వైవీ, మతీన్, శ్రీకాంత్, సూరిబాబు, రవిమారుత్, జీకేప్రసాద్, సాంబశివరెడ్డి, వీరన్న పాల్గొన్నారు.

వైరా టౌన్, జూలై 28: స్థానిక విజ్ఞాన్ పబ్లిక్ స్కూల్‌కు చెందిన ఆది శ్రీలక్ష్మి, రాధాలక్ష్మి.. బెస్ట్ టీచర్ అవార్డును రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర రావు నుంచి అందుకున్నారు.

సత్తుపల్లిటౌన్, జూలై 28: సత్తుపల్లి కేపీఆర్ గౌతమ్ స్కూల్ ఉపాధ్యాయులు కే వాణీ, లక్ష్మారెడ్డి, ఎస్‌కే ఝాన్సీ ఉత్తమ ఉపాధ్యాయులుగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అవార్డు అందజేశారు.

మధిర, జూలై 28: మధిర డివిజన్‌లోని శ్రీనిధి స్కూల్‌కు చెందిన కన్నెపోగు నాగరాజు, వేల్పుల ఉషా, మీనవోలు శ్రీభాస్కర స్కూల్‌కు చెందిన సాలిక వాసు, పీ కాటయ్య, సెయింట్ ఫ్రాన్సిస్ స్కూల్‌కు చెందిన వెంకటనారాయణ, జ్యోతి, అనియమ్మ, జయలక్ష్మి, భరత్ స్కూల్‌కు చెందిన షేక్ అజీమ్, తాండ్ర ఉమా, నారాయణ స్కూల్ నుంచి పీఎల్ కోటేశ్వరీ, ఠాగూర్ స్కూల్‌కు చెందిన ఎండీ సలీం, వివేకానంద బనిగండ్లపాడు స్కూల్ నుంచి రత్నకుమారి, ప్రగతి స్కూల్‌కు చెందిన కే మాధవి, మడుపల్లి సరస్వతి స్కూల్ నుంచి వై శ్రీనివాస్, మర్లపాడు సాయిశ్రీ గీత స్కూల్ నుంచి కే శ్రీనివాసరావు, దెందుకూరు శారద స్కూల్ నుంచి కే కృష్ణవేణిలను జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా సత్కరించారు.

తోపుడుబండి వితరణ

పెనుబల్లి, జూలై 28: పీఎంజేఎఫ్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ పీడీజీ పుట్టినరోజు సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ సప్తగిరి వీఎం బంజర వారి ఆధ్వర్యంలో వీధి వ్యాపారికి తోపుడుబండిని ఆదివారం అందజేశారు.

కాంగ్రెస్ విధానాలను ఎండగట్టాలి

మధిర, జూలై 28: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టాలని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం బీజేపీ కార్యాలయంలో ప్రధాని నరేంద్రమోదీ మన్ కిబాత్ కార్యక్రమాన్ని బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వీక్షించారు. అనంతరం ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన బీజేవైఎం జిల్లా కార్యదర్శి కాసిన నాగభూషణం కుటుంబ సభ్యులను పరామర్శించారు.

రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలి

బోనకల్లు, జూలై 28: మండలంలో కొత్తగా పట్టాదారు పాస్‌పుస్తకాలు పొందిన రైతులు రైతుబీమా కోసం ఆగస్టు 5వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి సర్వసుద్ధి సరిత తెలిపారు. 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు గల రైతులు రైతుబీమాకు అర్హులన్నారు

పేదలకు దుస్తుల పంపిణీ

మధిర, జూలై 28: పట్టణంలో ఆజాద్‌రోడ్డులో ప్రముఖ సామాజిక సేవకుడు, ఆశమిత్ర, ఆరోగ్య పర్యవేక్షకుడు లంకా కొండయ్య ఆధ్వర్యంలో ఆదివారం మధిర రైల్వేస్టేషన్‌రోడ్డులో ఉంటున్న పేద ముస్లిం కుటుంబానికి దుస్తులు అందజేశారు. కార్యక్రమంలో ఎక్కువ మొత్తంలో దుస్తులు అందజేసిన ఆర్యవైశ్య మిత్రులు లక్కీ ట్రవర్స్ నివాసి చేడే కృష్ణ దంపతులు వితరణ చేసిన బట్టలు ఆ కుటుంబానికి అందజేశారు.

పంచాయతీ కార్యదర్శికి సన్మానం

పెనుబల్లి, జూలై 28: మండలంలోని అడవిమల్లెల పంచాయతీ కార్యదర్శి నర్సింహారావు బదిలీపై కల్లూరు మండలం నారాయణపురం గ్రామ పంచాయతీకి వెళ్తున్న సందర్భంగా ఆదివారం అడవిమల్లెల రైతువేదికలో ఆదివారం గ్రామస్తులు సన్మానించారు.

పేలిన లారీ టైర్లు .. ట్రాఫిక్‌కు అంతరాయం

పెనుబల్లి, జూలై 28: ఖమ్మం నుంచి సత్తుపల్లి వస్తున్న లారీ ఆదివారం మండలంలోని వీఎం బంజర రింగ్‌సెంటర్‌లో టైర్లు పగిలి రోడ్డుకు అడ్డంగా నిలిచింది. మద్యం మత్తులో డ్రైవింగ్ చేశాడని స్థానికులు లారీడ్రైవర్‌ను కొట్టడంతో తలకు గాయాలయ్యాయి. రోడ్డు పక్కన ఉన్న షాపుల్లోకి వెళ్లకుండా లారీని నిలిపానని, అయినా కొంతమంది అనవసరంగా కొట్టారని డ్రైవర్ వాపోయాడు. లారీ రోడ్డుకు అడ్డంగా ఉండడంతో భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని గాయపడిన డ్రైవర్‌ను ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స అందించి పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లారు.

రంగమ్మకు నివాళి

సత్తుపల్లి, జూలై 28: తల్లాడ మండలం నూతనకల్ గ్రామానికి చెందిన గంగి దేవిపాడు సొసైటీ అధ్యక్షుడు తూము వీరభద్రయ్య, నూతనకల్ మాజీసర్పంచ్ తూము శ్రీనివాసరావు మాతృమూర్తి రంగమ్మ ఆదివారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య నూతనకల్‌లోని స్వగృహంలో రంగమ్మ మృతదేహాన్ని సందర్శించి నివాళి అర్పించి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు.

గుండెపోటుతో అంగన్‌వాడీ ఆయా మృతి

సత్తుపల్లి, జూలై 28: కల్లూరు మండలంలోని చండ్రుపట్ల సెక్టార్ వెన్నవల్లి గ్రామానికి చెందిన అంగన్‌వాడీ ఆయా బొల్లెపోగు దయమ్మ(59) ఆదివారం ఉదయం గుండెపోటుతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న సీడీపీవో మెహరున్నిస్సాబేగం, సూపర్‌వైజర్ సుజాత జయమ్మ మృతదేహానికి నివాళి అర్పించారు. దయమ్మకు భర్త, ముగ్గురు పిల్లలు ఉన్నారు.

విద్యార్థికి ఆర్థికసాయం

సత్తుపల్లిటౌన్, జూలై 28: పట్టణంలోని ద్వారకాపురి కాలనీకి చెందిన జావేద్ అనే బాలుడు క్యాన్సర్‌తో బాధపడుతున్నాడు. కుటుంబ సభ్యులకు ఆర్థిక స్థోమత లేకపోవడంతో యువసేనను సంప్రదించారు. స్పందించిన యువసేన సభ్యులు దాతల సహకారంతో రూ.19,247లను సేకరించారు. వీటిని ఆదివారం హైదరాబాద్‌లో బాలుడు చికిత్స పొందుతున్న తల్లిదండ్రులకు అందజేశారు.

బీఆర్ఎస్ నాయకుడు మృతి

వేంసూరు, జూలై 28: మండలంలోని అడసర్లపాడు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు గండ్ర సత్యనారాయణరెడ్డి (75) శ్వాసకోశ వ్యాధితో బాధపడుతూ ఆదివారం మృతిచెందాడు. ఆయనను కుటుంబ సభ్యులు మెరుగైన వైద్యం కోసం విజయవాడ ఆసుపత్రికి వెళ్లగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమెమల్యే సండ్ర వెంకటవీరయ్య కుటుంబసభ్యులతో ఫోన్ ద్వారా మాట్లాడి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

సత్తుపల్లిటౌన్, జూలై 28: సత్తుపల్లి 33/11 కే.వీ. సబ్‌స్టేషన్ పరిధిలోని సత్తుపల్లి టౌన్-3 పరిధిలోని జవహర్‌నగర్, రాజీవ్‌రోడ్డు, న్యూకొమ్మేపల్లి కాలనీ, రాజీవ్‌రోడ్డు, ఆర్‌కే హాస్పిటల్, గుడిపాడురోడ్డు, వెంగళరావునగర్ లో సోమవారం ఉదయం 8.30 నుంచి 11.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని విద్యుత్ శాఖ పట్టణ ఏఈ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

మంత్రి పొంగులేటి పర్యటన

వైరా రూరల్, జూలై 28: మండలంలో ఆదివారం సాయంత్రం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటించారు. పలువురిని పరామర్శించారు. స్థానిక సమస్యలపై ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరి శ్రీను, మాజీ సర్పంచ్ సాదం రామారావు, వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

వేపకుంట్లలో ఉచిత వైద్యశిబిరం

రఘునాథపాలెం, జూలై 28: మండల పరిధిలోని వేపకుంట్ల గ్రామంలో ఆదివారం ఖమ్మం నగరానికి చెందిన సంకల్ప హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. గ్రామస్తులకు పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వైద్య శిబిరం నిర్వహించిన సంకల్ప యాజమాన్యాన్ని గ్రామస్తులు అభినందించారు.

పెద్దమ్మగుడి అభివృద్ధికి సహకరించాలి

కారేపల్లి, జూలై 28: స్థానిక పెద్దమ్మ గుడి అభివృద్ధికి భక్తులంతా సహకరించాలని ఆలయ చైర్మన్ తురక నారాయణ కోరారు. గుడి ప్రాంగణంలో ఆదివారం భక్తుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వందేళ్ల చరిత్రగల పెద్దమ్మ గుడిని కొన్నేళ్ల క్రితం దాతల సహకారంతో పునర్నిర్మించినట్లు చెప్పారు. దీని అభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు. కమిటీ సభ్యులు తురక రాంబాబు, పేర్ని వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు, నాగేశ్వరరావు, శ్రీను, యాకయ్య. శ్రీనివాసరెడ్డి, నర్సింహ, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌కు మల్లెమడుగు విద్యార్థిని

విద్యార్థినిని అభినందిస్తున్న హెచ్ఎం కృష్ణవేణి

రఘునాథపాలెం, జూలై 28: ఖమ్మం నగరం మల్లెమడుగు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని అనిత రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైంది. ఆదివారం నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో జరిగిన పోటీల్లో 4 వందల మీటర్ల పరుగుపందెంలో అత్యంత ప్రతిభ కనబరిచి అండర్-14 విభాగంలో రాష్ట్రస్థాయికి ఎంపికైంది. ప్రతిభ చాటిన అనితను పాఠశాల హెచ్ఎం కృష్ణవేణి, పీడీ బియ్యని కృష్ణయ్య అభినందించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు సత్తుపల్లి విద్యార్థులు

సత్తుపల్లి, జూలై 28: ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో జరిగిన అసోసియేషన్ అథ